W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

16-4-2025





## పాతికేళ్ల పార్టీ పేరంటానికి రండి..!

ఇల్లెందులో వినూత్నంగా ఆహ్వానాలు

ఆడపడుచులకు బొట్టి పెట్టి పిలుపులు

ఎంపీ వద్దిరాజు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తదితరుల హాజరు

### పొలిటికల్



10

## కిష్టారం బంకర్ సమస్యపై సీఎం దృష్టి

రైతుల గుండెచప్పుడు సీఎం చెవిలోకి


- డిఎంఎఫ్‌టి నిధులపై దృష్టిసారించిన సత్తుపల్లి నేతలు
- సత్తుపల్లి సంక్షేమానికి సీఎం హామీ



## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పర్యటించారు ఇటీవల అకాలంగా సంభవించిన గాలి దుమ్ములు మరియు అకాల వర్షం కారణంగా రైతు ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం తడిసి ముద్దయింది.నోటి కాడికి వచ్చిన ధాన్యం ఇలా ఒక్కసారిగా నష్టం వాటిల్లడం చేత రైతులు గగ్గోలు పెడుతిన్నారని ,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని ఆయన సూచించారు.

08



# నేలకొండపల్లికి మోక్షం

## భూ భారతి పథకానికి పైలెట్ ప్రాజెక్టుగా నేలకొండపల్లి

- ప్రకటించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి..
- భూ సమస్యల పరిష్కారానికి నాంది..
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు..
- సంబురాలు చేసిన కాంగ్రెస్ నేతలు..

నేలకొండపల్లి రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు పంపింది.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పథకాన్ని అమలు చేసేందుకు నేలకొండపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది.. దీంతో మండలంలోని రైతుల సమస్యలకు మోక్షం లభించినట్లైంది.. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో  రైతులు ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది.. అందుకేనేమో మండవ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, రైతులు సంబురాలు చేసుకున్నారు.. స్వీట్లు పంచుకున్నారు.. టపాసులు కాల్చారు.. ర్యాలీ తీశారు.. పండుగ చేశారు.. మండలాన్ని ఎంపిక చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

"దున్నే వాడికే భూమి" అన్న నినాదాన్ని గుర్తుచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన "భూ భారతి", రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పానికి నిదర్శనం. రైతుల సమస్యలు తీర్చేందుకు నియోజకవర్గస్థాయి కమిటీలు, రెవెన్యూ సభలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం నేరుగా వారిని చేరుకుంటోంది

- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

06

మహా-పాలేరు



# అర్హులకే పథకాలు

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటినీ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలి

వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలి

రెవెన్యూ సదస్సులకు కార్యాచరణ చేపట్టాలి

### రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, భూ భారతిపై కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల లబ్ది అర్హులకు అందేలా పకడ్బందీగా కార్యాచరణ అమలుచేయాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, భూ భారతి లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టినట్లు, ఈ పథకం ద్వారా చిన్న తరహా పరిశ్రమలు లేదా యూనిట్ల ఏర్పాటుకు యువతకు సబ్సిడీతో 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా 29091, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 14220, బీసీ కార్పొరేషన్ ద్వారా 41881, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 6658 దరఖాస్తులు, మొత్తంగా 91850 దరఖాస్తులు సోమవారం నాటికి అందినట్లు, అన్ని దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ పూర్తిచేసినట్లు ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎంపిడిఓ లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

#### త్రాగునీటి సమస్యలుకు చర్యలు

ఇందిరమ్మ ఇండ్ల విషయమై అర్హులై, ప్లాట్లు ఉన్న ఎల్1 జాబితాను ఎంపిడివో సంతకంతో తీసుకొని, ఆమోదం కొరకు ఇందిరమ్మ కమిటీ ముందు ఉంచాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదం తర్వాత మండల ప్రత్యేక అధికారి ఆయా జాబితాను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం కొరకు సమర్పించాలన్నారు. ఇంచార్జ్ మంత్రుల ఆమోదం తప్పనిసరి అని తెలిపారు. వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటికి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. నియోజకవర్గాల వారిగా కావాల్సిన పనుల విషయమై నివేదిక సమర్పించాలన్నారు. ఇంట్రా, గ్రిడ్ లకు 1 లేదా 2 బఫర్ లు పెట్టాలన్నారు. క్రొత్తగా కాలనీలు, హాబీటేషన్ లు ఏర్పడ్డ చోట పైప్ లైన్ పొడిగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

#### భూ భారతి అమలుకు ప్రభుత్వం చర్యలు

భూ భారతి అమలుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. భూ భారతి అమలు విషయమై పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మం డలాన్ని ఎంపిక చేశారని తెలిపారు. మండల హెడ్ క్వార్టర్స్ లో భూ భారతి చట్ట అమలుపై అవగాహన కార్యక్రమం చేపడతామన్నారు.

## 17 న మహిళలకు జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం, ఏప్రిల్ -15, మహా:** జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 17న గురువారం ఉదయం 10.00 గంటలకు ఖమ్మం గాంధీ చౌక్ లోని కోటక్ మహీంద్రా బ్యాంకు పైన ఉన్న రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం తెలిపారు. 30-45 సంవత్సరాల వయస్సు కలిగి, డిగ్రీ పాసైన మహిళలు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని, ఎంపికైన వారు ఖమ్మం జిల్లాలో పనిచేయవలసి ఉంటుందని అన్నారు. మొత్తం 20 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో మహిళలు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి పేర్కొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**మధిర - మహా:** మధిర మండలంలోని వంగవీడు గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు వినియోగించుకోవాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కోరారు. ఈరోజు మధిర మండలంలోని వంగవీడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని, సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం - మహబాద్ రోడ్డుకు వనజీవి రామయ్య పేరు పెట్టాలి: వద్దిరాజు

**ఖమ్మం రూరల్, ఏప్రిల్, 15, మహా:** తన జీవితం మొత్తం మొక్కలు నాటాడానికే అంకితం చేసిన పద్మశ్రీ దరిపల్లి రామయ్య ధరిత్రి ఉన్నంతకాలం చిరస్థాయిగా నిలిచి ఉంటారని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇటీవలే మృతి చెందిన వనజీవి రామయ్య కు మంగళవారం రవిచంద్ర నివాళులు అర్పించారు. రెడ్డిపల్లి లోని ఆయన నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వద్దిరాజు మాట్లాడుతూ.. రామయ్య పేరు ఎప్పటికీ గుర్తుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం – మహబూబాబాద్ రోడ్డుకు వనజీవి రామయ్య మార్గ్ పేరుతో నామకరణం చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. ఖమ్మం నుంచి రెడ్డిపల్లి వరకు 8 కిమీ మేర వనజీవి రామయ్య మొక్కలు నాటారని గుర్తు చేశారు.

## సువర్ణక్షరాలతో లిఖించాల్సిన సభ



**దమ్మపేట -మహా :** వరంగల్ పట్టణంలో ఈ నెల 27వ తేదీన నిర్వహించబోయే రజతోత్సవ సభ చరిత్రలోనే సువర్ణక్షరాలతో లిఖింప జేసే విధంగా ఉంటుందని ఖమ్మం ఎంపి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిదిలోని పార్కలగండి సమీపంలో ఉన్న మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఫామ్ హౌస్ ప్రాంగణంలో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కనువిప్పు కలిగించే మహా సభలో మాజీ ముఖ్యమంత్రి ,బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 25 ఏండ్లలో పార్టీ చేసిన ఘనత గురించి వివరించనున్నారన్నారు.25 ఏండ్లలో 14 ఏండ్ల పాటు ఉద్యమ చరిత్ర ,మరో పదేళ్ళపాటు సువర్ణ తెలంగాణ పాలన గురించి వివరిస్తారన్నారు.తెలంగాణ ఎట్లా వచ్చిందో ...?వచ్చిన తెలంగాణ బంగారు తెలంగాణ ఎట్లా అయ్యిందో ...? ప్రజలకు కళ్ళకు కట్టినట్లు తెలుసుకోవాలంటే రజతోత్సవ సభకు హాజరు కావాల్సిందే అన్నారు.

FOLLOW: @ANNTELUGU
15-4-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# సీఎం సహాయ నిధి షరతులపై బీఆర్ఎస్ ఆగ్రహం

## పేదలపై సహానుభూతి కోల్పోయిన కాంగ్రెస్

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్

### ఖమ్మం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 17.44 లక్షల చెక్కుల పంపిణీ

**ఖమ్మం - మహా:** సామాజిక న్యాయానికి ఆయుధంగా వినియోగించాల్సిన ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితులు విధించి, గడచిన బీఆర్ఎస్ పాలనలో ఉన్న సహాయ లక్ష్యాల పట్ల విరుద్ధంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం సహాయ నిధి ద్వారా 65 లబ్ధిదారులకు 17.44 లక్షల చెక్కులను అందజేస్తూ ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలన పేదల అవసరాల పట్ల చులకన దృక్కోణం అవలంబిస్తోందని తీవ్రంగా విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ నిధులు అవసరానుసారంగా అందించగా, ప్రస్తుతం కేవలం రూ.60 వేలకే పరిమితం చేయడం హేయమని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అనే ప్రజల పీడను తీరుస్తూ ఉండాల్సిన యంత్రాంగాన్ని, నేటి ప్రభుత్వంలో అధికారి శాసించేది కాకుండా ఆంక్షలు విధించే పరికరంగా మార్చిన విధానం పట్ల తాతా మధుసూదన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదరైతు, కుటుంబం అవసరాన్ని విశ్లేషించి, ఎంత మొత్తం అవసరమో అంత మొత్తాన్ని చెక్కులుగా మంజూరు చేశామన్నారు. కాని ఇప్పుడు నిత్యావసరాలకు మించిపోయే ఖర్చులు ఉన్నా, కేవలం రూ.60 వేలకే పరిమితం చేస్తున్న విధానంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఓట్ల కోసం కలలు చూపించి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ నేతల తీరుపై ఘాటుగా స్పందించిన తాతా మధుసూదన్, "ప్రజల్ని 420 విధానంతో మోసగించారు. వారి పాలన ప్రజా సంక్షేమానికి కాకుండా, దోచుకోవడానికే మారింది. ప్రజలు ఇక నిజాన్ని గ్రహించి



ప్రతిస్పందన ఇవ్వడం మొదలుపెట్టారు," అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రూరల్ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మధిర మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు, మధిర నగర అధ్యక్షులు కరుమూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల శ్రీనివాస్, బంక మల్లయ్య, తాతా ప్రసాద్, పేరం వెంకటేశ్వర్లు, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, దేరంగుల బ్రహ్మం, బొగ్గుల భాస్కర్ రెడ్డి, చామకూరి రాజు, ధనాల శ్రీకాంత్, లెనిన్ చౌదరి, సద్దాం షేక్, చీకటి రాంబాబు, నెమలికొండ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కేసీఆర్ సంకల్పానికి ఫలితం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కేసీఆర్ సంకల్పానికి ఫలితమని, ఆయన నడిపించిన ఉద్యమం, గులాబీ జెండా లేకపోతే ఈ రాష్ట్రం రావడం కష్టమేనని తాతా మధుసూదన్ గుర్తు చేశారు. తెలంగాణ సాధనలోని కలలు నెరవేర్చిన కేసీఆర్ పాలనకే ప్రజలు మళ్లీ ఆశపడుతున్నారని స్పష్టం చేశారు. కొడంగల్ ప్రాంతంలో గిరిజనుల భూముల విషయంలోనూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని భూముల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న వ్యూహాలు, ప్రైవేట్ వ్యక్తుల చేతిలో భూములను అప్పజెప్పే కుట్రగా అభివర్ణించారు. "కేసీఆర్ పిలుపుతో కేటీఆర్, హరీష్ రావు పోరాటం వల్లే కొడంగల్ గిరిజనులకు, యూనివర్సిటీ విద్యార్థులకు రక్షణ లభించింది, అన్నారు.



## జర్నలిస్టులకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**మధిర ఏప్రిల్ 15,మహా:** అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇల్లు, ఇళ్లస్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి, శ్రీ రామోజీ యోగేష్ కోరారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. తొలి సభ్యత్వాన్ని సీనియర్ జర్నలిస్టులు అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళి చేతుల మీదగా సీనియర్ జర్నలిస్టు పాగి బాలస్వామికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మధిర ప్రాంతంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని వారు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి సారథిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో, రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రావిరాల శశి కుమార్, ముప్పా మురళి, మక్కెన నాగేశ్వరరావు, కిలారి కిషోర్, నాళ్ళ శ్రీనివాసరావు, కాకరపర్తి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, సుంకర సీతారాములు, చల్లా శ్రీనివాసరెడ్డి, ముప్పా రామకృష్ణ, రావూరి కృష్ణ ప్రసాద్, దుబాసి రాజేష్, రాము, మధు, పల్లబోతు ప్రసాదరావు, వేముల నవీన్, కొంగల విజయ్, పసుపులేటి ఈశ్వర్ రవితేజ, ఆదూరి విజయ్ రాజు, లిక్కి రవీంద్ర, చారు గుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి, తలారి రమేష్, పగిడిపల్లి ప్రభాకర్, కంచ పోగు కోటేశ్వరావు, వేల్పుల పవన్, దోర్నాల కృష్ణ, సంతోష్ వివిధ పత్రికలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భద్రాద్రి నుండి అధిక సంఖ్యలో కదలాలి

### కార్యకర్తల సమావేశంలో రావులపల్లి

**మహా భద్రాచలం:** వరంగల్ లో జరిగే బి ఆర్ ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవ బహిరంగ సభకు పట్టణం నుండి అధిక సంఖ్యలో శ్రేణులు కదలి రావాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కోరారు.మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో మండల పార్టీ అనుబంధ రంగాల కమిటీల సమావేశం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ 27వ తేదీన భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డులలో కార్యకర్తలు గులాబీ జెండా ఎత్తి వరంగల్ కు బయలుదేరాలని, తెలంగాణ తెచ్చిన పార్టీ తెలంగాణ అభివృద్ధి చేసిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు.అనంతరం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ, చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో వరంగల్ సభ జరగబోతుందని, గులాబీ కార్యకర్తలకు ఇది ఒక పండుగ వాతావరణంలోజరిగే తెలంగాణ ప్రజల సొంత పార్టీ సభకు ప్రజలందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, మండల పార్టీ నాయకులు కాపుల సూరిబాబు,మోరాల డానియల్ ప్రదీప్, గుంజ ఏడుకొండలు,అయినాల రామకృష్ణ,బద్ది బాబి, మోహన్ రావు, రావూరి రవి కిరణ్,జక్కం గోపి, ఇమంది నాగేశ్వరరావు, పసుపులేటి రమేష్, మహిళా నాయకులు పూజల లక్ష్మీ, ఏలూరి ప్రియాంక, తెల్లం రాణి, సలోమి తదితరులు ఉన్నారు.



## వేడి గాలులకు అధికారిక గుర్తింపు..

తెలంగాణలో ఏప్రిల్ నెల మొదటి వారం నుంచే ఉష్ణతాపం తీవ్రత అందుకుంటూ, ప్రజల జీవితాలకు ముప్పు చూపించడమే కాదు, వారి ఆరోగ్య పరిస్థితిని కూడా విషమం చేసింది. ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికు లు, పేద ప్రజలు అత్యధికంగా ప్రభావిత మవు తున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు, 45 డిగ్రీలు దాటుతున్న తరుణంలో, ప్రభుత్వం 'హీట్‌వేవ్'ను ప్రకృతి విపత్తుగా ప్రకటిస్తూ, ఆ ప్రస్తుతమైన జీవో (ఆర్డర్ నెం. 2, తేదీ: 13.04.2025) జారీ చేసింది. ఈ ప్రకటన ఆధారంగా మరణించిన వ్యక్తి కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాల ని నిర్ణయించబడ్డాయి.






# దటీజ్ రేవంతన్న..!

తెలంగాణ రాష్ట్రం ఈ వేసవిలో అత్యంత భయంకరమైన ఉష్ణతాపాన్ని ఎదుర్కొంటోంది. సగటు ఉష్ణోగ్రతలు, సాధారణంగా ఎక్కువగా ఉండే గరిష్ట స్థాయిలను దాటి, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. వృద్ధులు, గర్భిణీలు, పనివారు, కూలీలు తదితరులు ఈ వేడిగాలుల కారణంగా మరణాలు లేదా తీవ్ర దెబ్బలు పడుతున్నారు. ఈ పరిస్థితిని స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఒక విజ్ఞతనిర్ణయం తీసుకుని 'హీట్‌వేవ్'ను ప్రకృతి విపత్తుగా గుర్తించి, దీనితో సంబంధించి కీలకమైన చర్యలను ప్రకటించింది. ఈ చర్యలు ప్రథమ దృష్ట్యా ప్రజల జీవితం కాపాడే దిశగా తీసుకున్న భరోసా కావచ్చు, అదే సమయంలో ప్రభుత్వానికున్న సున్నితమైన మానవత్వం యొక్క విశాలతను కూడా ప్రతిబింబిస్తుంది.

ఖమ్మం - మహా

### నిర్మాణ కార్మికులపై ప్రత్యేక దృష్టి

పగటివేళల్లో, 11 గంటల నుంచి 4 గంటల మధ్య ఎక్కువ వేడి ఏర్పడుతుంది. ఇది నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ప్రాణాంతకమయ్యే సమయం. వీరు బహిరంగ ప్రదేశాల్లో పనిచేస్తున్నందున, వేడి గాలులు వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ నేపథ్యంలో, నిర్మాణ కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం. జీవోలో ప్రత్యేకంగా ఈ అంశంపై చర్చించి, 11 నుండి 4 గంటల మధ్య బహిరంగ కార్యకలాపాలను తగ్గించాలని సూచించింది.

### ప్రభుత్వ చర్యలతో కూడిన సమగ్ర ముందడుగు

ప్రభుత్వ ఉత్తర్వు తప్పనిసరిగా సానుకూల దిశగా అడుగులు వేసింది. అయితే, ప్రభుత్వ చర్యలకే పరిమితం కాకుండా ప్రజలు కూడా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రోత్సహిం చబడాలి. వారు ఎండలో ఎక్కువ సేపు గడపడం, అవసరమేకుండా ప్రయాణించడం, శరీరాన్ని నీరసం చేయడం వంటి వాటిని నివారించాలి.

### అధికారులకు స్పష్టమైన ఆదేశాలు.

ఈ ఉత్తర్వులో జిల్లా కలెక్టర్లు, తహసిల్దార్లు, వైద్య ఆరోగ్య శాఖాధికారులు, రెవెన్యూ అధికారులు, తదితర సంబం ధిత విభాగాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయబడ్డాయి. హీట్‌వేవ్ కారణంగా మరణించిన వారి గురించి సమగ్ర నివేదికను రూపొందించడం, మరణం హీట్‌వేవ్ కారణమైందని వైద్యపరమైన ధృవీకరణ తీసుకొని తక్షణమే నష్టపరిహారం చెల్లించడం వంటి విధానాలను స్పష్టంగా వివరిస్తూ, ఈ చర్యలు త్వరితగతిన అమలు చేయాలని సూచించబడ్డాయి.

### గత ఏడాది దారుణ గణాంకాలు

2023 వేసవిలో రాష్ట్రంలో హీట్‌వేవ్ ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ, 87 మంది మృత్యువాత పడ్డారు. ఈ వారిలో 45 మంది పేద కార్మికులు, 17 మంది వృద్ధులు, 12 మంది గర్భిణీలు ఉన్నారు. ఈ గణాంకాలు ప్రభుత్వాన్ని మరింత అప్రమత్తం చేశాయి. ప్రజల ఆరోగ్య పరిస్థితిని ముందే గమనించి, ఈసారి ముందస్తు చర్యలను అమలు చేయడానికి జీవో జారీ చేయడాన్ని సమర్థించవచ్చు.

# వేసవి నీటి సరఫరాపై సమీక్షా కసరత్తు

నీటి వినియోగంపై ప్రజల్లో అవగాహన

100 రోజుల వరకు నీటి నిల్వలు

పంపకాలపై నిఖార్సైన పర్యవేక్షణ

అత్యవసరంగా బోర్లు-ట్యాంకర్లు

కమిషనర్ అభిలాష్ అగస్త్య ఆదేశాలు



**ఖమ్మం - మహా:** వేసవి ఋతువు రాకతో తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అభిషేక్ అగస్త్య ఇంజనీరింగ్ విభాగాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీరు అందించేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై ఈ సమాలోచన జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "తాగునీటి సరఫరా వ్యవస్థలో లీకేజీల నివారణ, పంపకాలపై నిఖార్సైన పర్యవేక్షణ, అవసరమైనంత నీటి నిల్వల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎండాకాలంలో నీటి వృథా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని ఆదేశించారు.

### గ్రిడ్ నీటి నిల్వలు విశ్వాస నింపే స్థాయిలో...

ఖమ్మం పట్టణానికి ప్రధానంగా సరఫరా అయ్యే పాలేరు జలాశయంలో ప్రస్తుతం నూరయిన రోజుల వరకు సరిపడే నీటి నిల్వలు ఉన్నాయని కమిషనర్ తెలిపారు. ప్రజలకు నిరంతర నీటి పంపిణీ కొనసాగించేందుకు ఈ నిల్వలు ఎంతో బలాన్నిస్తాయని ఆయన పేర్కొన్నారు.

### ప్రత్యామ్నాయ చర్యలతో కార్యాచరణ సిద్ధం.

తాత్కాలిక అంతరాయాలు ఏర్పడినపుడే కాక, అత్యవసర సమయంలో కూడా నీటి పంపిణీ కొనసాగించేందుకు ప్రస్తుతం 548 చేతిచుక్క బోర్లు, 76 విద్యుత్ బోర్లు, 14 నీటి ట్యాంకర్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వీటిని అవసరానుసారంగా వినియోగించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.

### ప్రతి డివిజన్‌కి పర్యవేక్షణా బృందాలు

మొత్తం మున్సిపల్ పరిధిలోని 21 వాటర్ ట్యాంకులను పర్యవేక్షించేందుకు ఆరుగురు లైన్‌మెన్‌ను నియమించి, వారి పైన ప్రత్యక్ష నియంత్రణ కోసం సహాయ ఇంజినీర్లను నియమించినట్లు కమిషనర్ వెల్లడించారు. ప్రతి ప్రాంతానికీ సముచిత నీటి పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టారు.

### ప్రస్తుత నీటి సరఫరా స్థితి

ప్రస్తుతం ఖమ్మం మున్సిపల్ కార్యపరిధిలో 35 మిలియన్ లీటర్ల నీరు నగర పాలక సంస్థ ద్వారా, మరో 34 మిలియన్ లీటర్లు పాలేరు జలమార్గం ద్వారా ప్రతిరోజూ సరఫరా అవుతున్నాయి. మొత్తం 69 మిలియన్ లీటర్లు సరఫరా కాగా, నగరానికి తాగునీటి డిమాండూ అదే స్థాయిలో ఉన్నదని సమాచారం.

### ప్రజల్లో అవగాహనే ప్రాధాన్యం

కేవలం యంత్రాంగం చర్యలకే పరిమితం కాకుండా, ప్రజల్లో నీటి వినియోగంపై బాధ్యతారీతిగా ప్రవర్తించేలా చైతన్యం కలిగించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. "తాగునీటి వనరులు పరిమితమైనవి. వాటిని జాగ్రత్తగా వినియోగించడం మన బాధ్యత" అని తెలిపారు.

## ఖమ్మం జిల్లా అర్చకుల సమ్మేళనంలో ఉద్యోగ భద్రతపై చర్చ

**రఘునాథపాలెం - మహా:** రఘునాథపాలెం మండలంలోని వి.వెంకటయపాలెం రామాలయంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపంలో దూప దీప నైవేద్య అర్చక సంఘ సమావేశం జరిగింది. దీనికి ఖమ్మం జిల్లా డీడీఎన్ అర్చక సంఘ అధ్యక్షుడు మునగలేటి రమేష్ శర్మ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అర్చక సంఘ అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ, ఖమ్మం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం.వీరాస్వామి, ఇన్‌స్పెక్టర్ ఎం.అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వాసుదేవ శర్మ మాట్లాడుతూ, "అర్చకులు సాధించాల్సిన కీలక అంశాల్లో ఉద్యోగ భద్రత, వేతనం ముఖ్యమైనవి. వాటి కోసం జిల్లా స్థాయి సంఘాలు కలసి పనిచేయాలి" అని అన్నారు. సహాయ కమిషనర్ వీరాస్వామి మాట్లాడుతూ, "అర్చకులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలి" అని సూచించారు.



## పాతికేళ్ల పార్టీ పేరంటానికి రండి..!

**ఇల్లెందు, ఏప్రిల్, 15, మహా:** సన్నాయి మేళం సప్పుడు.. బాజా భజంత్రీల మోతలు.. వెంట నడిచిన మహిళా నేతలు.. కుంకుమ పూలు, కుంకుమ, గంధం, వాయినాలు.. ఇవన్నీ ఏ పెండ్లి కార్యానివో అనుకుంటే.. పప్పులో కాలేసినట్లే..! ఈ హడావిడి ..... ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కు సన్నాహకంగా ఇల్లెందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. మేళ, తాళాల నడుమ పార్టీ ముఖ్య నాయకుల ఇళ్లకు వెళ్లి బొట్టు పెట్టి వరంగల్ సభకు ఆహ్వానించారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, తెలంగాణ ఉద్యమకారుడు దిండిగాల రాజేందర్ అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళా నేతలు, కౌన్సిలర్లు వెంట నడిచారు. ఇల్లెందు మున్సిపాలిటీ 7 వార్డులో గల 2 నెంబర్ బస్తీలో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తల కుటుంబాల్లో ముఖ్యులైన బజారు సత్యనారాయణ, ఎంఏ రవూఫ్, చాగర్ల సరళ, సామల రవితేజ ఇళ్లకు వెళ్లి బొట్టు పెట్టి, కుటుంబ సభ్యులందరినీ వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు హాజరు కావాలని ఎంపీ వద్దిరాజు కోరారు. ఒక ప్రాంతీయ పార్టీ పాతికేళ్లుగా క్రియాశీలకంగా ప్రజల కోసం అంకితమై పని చేయడం చాలా అరుదు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ తర్వాత అంతటి ఘనత బీఆర్ఎస్ కే దక్కిందన్నారు.



## గ్యారెంటీ పథకాల్లో విఫలమైన కాంగ్రెస్

**వైరా - మహా:** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, మాయ మాటలతో ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ తీవ్ర విమర్శలు చేశారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు కూడా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వచ్చే రోజుల్లో వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఘనవంతంగా నిర్వహించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. "కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన 'ఐదు గ్యారెంటీలు' వాస్తవంలో ప్రజలకు లభించలేదు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ వాగ్దానం అమలుకాకుండా ఉంది. రైతు భరోసా పేరుతో ప్రకటించిన పథకం 40 శాతం కూడా పూర్తవ్వలేదు," అని మదన్ లాల్ విమర్శించారు. ఈ సమావేశంలో వైరా మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు కటా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, పలు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## గులాబీ దండు కదం తొక్కాలి..!

**ఇల్లెందు, ఏప్రిల్, 15:మహా:** వరంగల్ లో జరిగే సభకు ఇల్లెందు నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని అన్నారు. మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియా నాయక్ అధ్యక్షతన మంగళవారం ఇల్లెందు నియోజకవర్గ పార్టీ విస్తృత సమావేశం జరిగింది. ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరంగల్ లో పది లక్షల మందితో జరిగే సభలో.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం మాట్లాడుతరోనని తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఏడాదిన్నరకే ప్రజలు విసిగి, వేసారి పోయారని అన్నారు. ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయలేక చేతులెత్తేశారని విమర్శించారు. కేసీఆర్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని అన్నారు. సమావేశంలో గ్రంధాలయ సంస్థ మాజీ అద్యక్షుడు దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ జెడ్పీ మాజీ చెర్మన్ ఆంగోత్ బిందు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ లక్కినేని సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




# నేలకొండపల్లికి మోక్షం

## భూ భారతి పథకానికి పైలెట్ ప్రాజెక్టుగా నేలకొండపల్లి మండలం..

- ప్రకటించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి..
- భూ సమస్యల పరిష్కారానికి నాంది..
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు..
- సంబురాలు చేసిన కాంగ్రెస్ నేతలు..

**నేలకొండపల్లి రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు పంపింది.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పథకాన్ని అమలు చేసేందుకు నేలకొండపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది.. దీంతో మండలంలోని రైతుల సమస్యలకు మోక్షం లభించినట్లైంది.. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో రైతులు ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది.. అందుకేనేమో మండవ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, రైతులు సంబురాలు చేసుకున్నారు.. స్వీట్లు పంచుకున్నారు.. టపాసులు కాల్చారు.. ర్యాలీ తీశారు.. పండుగ చేశారు.. మండలాన్ని ఎంపిక చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.**




**(మహా-పాలేరు):** తెలంగాణ రైతుల భూ స్వాధీనం కలలుగా మారిన ఈ యుగంలో, వారికి న్యాయం చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "భూ భారతి" పథకం, నూతన యుగానికి నాంది పలికింది. గతంలో రైతులను ఆవేదనకు గురి చేసిన ధరణి వ్యవస్థను తొలగిస్తూ, భూమి దున్నే వారికి హక్కు కల్పించే పథకంగా "భూ భారతి" రూపుదిద్దుకుంది. ఈ పథకానికి పైలెట్ ప్రాజెక్టుగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేయడం, ఆ ప్రాంత రైతుల జీవితాల్లో వెలుగులు నింపింది. అంబేద్కర్ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించడం, సామాజిక న్యాయానికి అంకురార్పణగా నిలిచింది. ధరణిలో చిక్కుకొని కన్నీరు మున్నీరైన వేలాది మంది రైతులకు ఇది కాస్త న్యాయం.. కాస్త ఊరట. ఈ క్రమంలోనే నేలకొండపల్లి రైతుల ఆనందం మిన్నంటింది. పండుగల వాతావరణం నెలకొంది. ప్రజాప్రతినిధుల కృషితో నేలకొండపల్లిలో ఓ సాంఘిక విప్లవమే మోగుతోంది. భూభారతి పైలెట్ ప్రాజెక్ట్ కీర్తిని సొంతం చేసుకున్న నేలకొండపల్లి ఇప్పుడు నూతన భూ చరిత్రలో నిలిచిపోయే అధ్యాయంగా మారుతోంది.

### భూమి దున్నే వాడికే హక్కు... భూ భారతితో భరోసా.

రైతు పంటలు పండించేదిగా కాక భూమి కోసం పోరాడేవాడిగా మారిపోయిన గత దశాబ్దానికి తెరదించే ప్రయత్నం "భూ భారతి" పథకం. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పినట్టు, ఇది రైతుల భవిష్యత్తుకు బలమైన పునాది. ధరణి విధానం వల్ల లక్షలాది మంది రైతులు భూముల పత్రాలు కోల్పోయారు. నూతన భూముల లేఅవుట్లు, అసైన్మెంట్, సాదాబైనామా భూములకు పట్టాలు లభించక రైతులు నిరాశకు గురయ్యారు. అధికారుల తడబాటు, వ్యవస్థల గందరగోళం వల్ల ఎంతోమంది భూమి ఉన్నా లేని వారిగా మిగిలిపోయారు. ఈ నేపథ్యంలో, "దున్నే వాడికే భూమి" అన్న నినాదాన్ని గుర్తుచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన "భూ భారతి", రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పానికి నిదర్శనం. రైతుల సమస్యలు తీర్చేందుకు నియోజకవర్గస్థాయి కమిటీలు, రెవెన్యూ సభలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం నేరుగా వారిని చేరుకుంటోంది.

### పైలెట్ ప్రాజెక్టుగా నేలకొండపల్లి ఎంపిక

తెలంగాణ వ్యాప్తంగా నాలుగు మండలాల్లో భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించగా, పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి ఎంపిక కావడం గర్వకారణం. ఇది కేవలం పైలెట్ ప్రాంతమే కాదు %-% భూసమస్యలపై నూతన శాస్త్రీయ పద్ధతిలో పరిష్కారానికి రంగం సిద్ధం చేసిన ప్రాంతంగా చరిత్రలో నిలుస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి భూ సమస్యల పరిష్కారానికి మొగ్గు చూపడమే కాక, పాలేరు ప్రజల నమ్మకానికి న్యాయం చేశారు. గ్రామాల వారీగా రెవెన్యూ సభలు, సమస్యల నమోదు, ప్రాథమిక సరిచూడీలు, తుది నివేదికలు వంటి వ్యవస్థా పద్ధతులు అమలవుతూ ఉన్నాయి. ఈ ప్రక్రియ ద్వారా రైతులు నేరుగా ప్రభుత్వంతో సంబంధం ఏర్పరచుకోగలుగుతున్నారు.

### రైతుల హర్షధ్వానాలు.. ప్రజాప్రతినిధుల విశ్వాసార్హతకు ముద్ర

నేలకొండపల్లిలో ఈ ప్రకటన వెలువడిన క్షణం నుంచే గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు సంబరాలలో పాల్గొన్నారు. ర్యాలీలు, టపాసుల పేలుళ్లు, మిఠాయిల పంచకం అన్నీ కూడి ఒక నూతన ఆశావహ శకాన్ని ప్రకటించాయి. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు రైతుల మట్టిలోకి తిరిగి వచ్చే నమ్మకం. నేతల నడకలో నిజాయితీ, రైతు వ్యథలో హృదయం కలిగి ఉన్న పాలకుల పరిపాలనకు ఇది ప్రతీక.

### భూవిస్తీర్ణం లెక్కల్లో నేలకొండపల్లి ప్రాధాన్యత

మండలంలో మొత్తం భూవిస్తీర్ణం: 40,000 ఎకరాలు
సాగులో ఉన్న భూమి: 37,405 ఎకరాలు
సాగులో లేని భూమి: 231 ఎకరాలు
ప్రస్తుత పాస్ పుస్తకాల సంఖ్య: 35,650
ఈ గణాంకాలు నేలకొండపల్లి మండలం భూభరిత ప్రాంతంగా, వ్యవసాయ కేంద్రంగా ఎంత కీలకంగా ఉందో చెప్పే ఉదాహరణ. ఇక్కడ అమలు చేస్తున్న భూభారతి పథకం, రాష్ట్రవ్యాప్తంగా అమలయ్యే భవిష్యత్తు విధానానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. పథకపు విజయవంతమైన అమలు ద్వారా ఇక్కడి అనుభవాలను ఇతర మండలాలకు అన్వయింపజేయవచ్చు.

### భూ భారతితో భరోసా - ధరణికి వీడ్కోలు

తెలంగాణ రైతుల నెత్తిన దండుగా మారిన ధరణి వ్యవస్థకు గుడ్‌బై చెబుతూ, భూమిపై హక్కు కలిగిన వారికే పాస్ పుస్తకాలు అందించే భూభారతి పథకం, భూమి పరంగా రైతులకు విముక్తి కలిగిస్తోంది. న్యాయమైన భూస్వామ్యాన్ని ఆమోదించే ఈ నూతన విధానం, వ్యవసాయ న్యాయానికి రాజదర్వాజంగా నిలుస్తుంది. ఇది కేవలం పైలెట్ ప్రాజెక్టుగా ఆగిపోకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి, గ్రామీణ జీవనశైలిలో నిజమైన భద్రతను కలిగించాలి. అప్పుడే రైతన్న తల మీద ఒత్తిడికి ముగింపు, భూమికి నిజమైన భద్రత, వ్యవసాయానికి స్థిరమైన ఆదారం లభిస్తుంది.

# అగ్ని ప్రమాద బాధితులకు ఏటీఏ ఆర్థిక సాయం

**చర్ల ,మహా:** చర్ల ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో పిరాయిగూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కి గురైన వాగెలక్ష్మి, బొర్ర లక్ష్మి, సోడి మంగమ్మ, సోందె సమ్మక్క, కారం సోమమ్మ, వాగె లక్ష్మయ్య కుటుంబాలకు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటిఏ) ఆర్థిక సాయం అందించారు. రాష్ట్ర నాయకులు బెండ బోయిన సత్యనారాయణ దంపతులు మరియు ఆదివాసి మహిళా టీచర్ %ూూూ% మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి చేతుల మీదగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ చర్ల మండల శాఖ ఆధ్వర్యంలో సేకరించిన ఆర్థిక సాయం రూ,10 వేలు మరియు 50 కిలోల బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఏటిఏ రాష్ట్ర నాయకులు బెండ బోయిన సత్యనారాయణ,ఏ టి ఏ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబాలకు , వారికి రావలసిన తక్షణ ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందించాలని, ఇతర దాతలు ఉద్యోగస్తులు స్వచ్ఛంద సేవా సంస్థలు స్పందించి తక్షణమే బాధిత కుటుంబాలకు కావలసిన మౌలిక వస్తువులు కల్పించుటకు ప్రతి ఒక్కరు ఆర్థిక సహాయం చెయ్యాలని కోరారు.చర్ల మండలం కూడా ఇలాంటి అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి చేయాలని అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని.. ఇందిరమ్మ ఇళ్లను పేద ఆదివాసీల అందరికీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర కార్యదర్శి సవలం వీరాస్వామి, ఏటిఏ మండల అధ్యక్షులు శ్యామల రామారావు , ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మీపతి , ఏ ఎస్ పి డివిజన్ అధ్యక్షులు సొందే మల్లు దొర ఆదివాసి మహిళ నాయకురాలు దేశ ధనలక్ష్మి,మండల గౌర అధ్యక్షులు సోయం శేషు , మెండి రాజకుమార్. కోర్స రాజబాబు. సోయం శ్యామ్ పరిష్క రాజు. పొడియం రామకృష్ణ తెల్లం హరికృష్ణ, కోరం మురళి, కారం నవీన్, వాగే వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు రెన్యుమరేషన్ చెల్లించాలి



**మహా భద్రాచలం:** ఫిబ్రవరి 2025 నెలలో కాంట్రాక్టు ప్రాతిపదికన నియమింపబడిన డీఎస్సీ 2008 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ మోడ్ లో ట్రెజరీ సైట్ లో ఉపాధ్యాయుడి పేరు, ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ తో అనుసంధానం చేసి డ్రాయింగ్ ఆఫీసర్లు వారికి రెన్యుమరేషన్ చెల్లింపబడునట్లు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు సంబంధిత డ్రాయింగ్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి, రాష్ట్ర కౌన్సిలర్ కెచ్చల మాధవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పోలేబోయిన గంగరాజు, సనప కృష్ణబాబు, వాంకుడోత్ సరియా, బూరుగు హనుమంతు లు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి



**సత్తుపల్లి,మహా:** సోమవారం రాత్రి స్థానిక యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో డా. బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చావ రవి మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పిల్లలందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. విద్యారంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ, కేంద్రీకరణ విధానాలను తీవ్రంగా నిరసించారు. రాజ్యాంగ మౌలిక అంశాలైన ఫెడరలిజం, లౌకికవాదం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, న్యాయశాఖ స్వతంత్రతను కాపాడుకోవాలని, అప్పుడే దేశ సమైక్యత, సమగ్రత కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో యు టి ఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర బాధ్యులు జి వి నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శి బుర్రి రాజు, జిల్లా కార్యదర్శులు డి ఉమామహేశ్వర రెడ్డి, వి వి రామారావు, కె నిర్మలకుమారి, సత్తుపల్లి, వేంసూరు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సంబురాలు...!



**నేలకొండపల్లి, ఏప్రిల్ 15 మహా:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి లో నేలకొండపల్లి మండలం ను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయటంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంబురాలు నిర్వహించారు. తొలుత స్థానిక తహశీల్ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాణా సంచాలు కాలుస్తూ....నినాదాలు చేస్తూ సంబురాలు చేశారు. సీఎం రేవంత్రెడ్డి తో పాటు మంత్రులు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు... భూ భారతి చట్టం తో రైతుల సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు. ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ గా నేలకొండపల్లి మండలం ను ఎంపిక చేసినందుకు మంత్రి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వజ్జా రమ్య, జెర్రిపోతుల అంజిని, శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, భద్రయ్య, వెంకన్న, మైశా శంకర్, బచ్చలకూరి నాగరాజు, బొండయ్య, బోయిన వేణు, రావెళ్ల కృష్ణారావు. ఈవూరి శ్రీనివాసరెడ్డి, యడవల్లి నాగరాజు, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, ముంద్రా నాగప్రసాద్ పాల్గొన్నారు.

## భారతితో రైతుల సమస్యలు పరిష్కారం చూపాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 15 మహా:** తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం కు మంచి పేరు తీసుకరావాలని కాంగ్రెస్ నాయకులు తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. మంగళవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన 'స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు ను మర్యాపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కొత్త చట్టం పట్ల స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతుల కు అందుబాటులో ఉంటూ చట్టం ను అమలు చేసి ప్రభుత్వ ప్రతిష్టను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయుకులు జె ర్రిపోతుల అంజిని, రావెళ్ల కృష్ణారావు, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, యడవల్లి నాగరాజు, కడియాల నరేష్, దోసపాటి శేఖర్, కట్టెకోల నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, కొత్తపల్లి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిషత్ ఎన్నికల కోసం పడిగాపులు

**పోటీ చేయడానికి ఉర్రూతలూగుతున్న యువత**

**జిల్లాలో 6,81,174 మంది ఓటర్లు**

### 236 ఎం పి టీ సి, 22 జెడ్ పిటీ సి స్థానాలకు ఎన్నికలు

**మహా భద్రాచలం:** ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు ముందే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉండడంతో, గ్రామీణ మండలాలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికలు షెడ్యూల్ ఎప్పుడు ప్రకటిస్తారా..అని ఎదురు చూస్తున్నారు. ఈసారి ఎన్నికలలో పోటీ చేయడానికి యువత ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఇప్పటికే అధికారులు ఓటర్ల తుది జాబితా విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 6,81,174 మంది ఓటర్లు ఉండగా, వారిలో పురుషు లు 3,31,336 మంది, మహిళలు 3,49,816 మంది కాగా ఇతరులు 22 మంది ఉన్నారు.జిల్లాలో 236 ఎం పి టీ సి స్థానాలకు, 22 జెడ్ పి టీ సి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాలో జరగనున్న పరిషత్ ఎన్నికలను అన్ని రాజకీయపార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఇప్పటికే పలు రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఎంపికను చేసి తమ తమ నియోజక వర్గాలలో ప్రచారం చేసుకోవాలని సమా యత్తం చేస్తున్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్, కామ్యూనిస్ట్ పార్టీ లు పరిషత్ ఎన్నికలలో సత్తా చాటడానికి ప్రయ త్నాలు మొదలుపెట్టారు. అధికార పార్టీ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్ము కోగా, బి ఆర్ ఎస్, కామ్యూనిస్టు పార్టీ లు కూడా ఆరు గ్యారెంటీ లు అమలు చేయడంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రచార అస్త్రాలుగా వాడుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. ఈసారి ఎన్నికలలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు కూడా పోటీ చేయడానికి సిద్ధం అంటున్నారు. టీడీపీ, జనసేన విడివిడిగా పోటీ చేస్తారా...? లేక బీజేపీ తో పొత్తు పెట్టుకుంటారా..? అనే విషయం ఆసక్తిగా మారింది.

### జిల్లాలో మండలాల వారీగా ఓటర్లు

ఆళ్ళపల్లి.....9,285
అన్నపురెడ్డి పల్లి... 16,962
అశ్వాపురం... 33,564
అశ్వారావుపేట.. 30,805
భద్రాచలం... 41,008
బూర్గంపహాడ్... 50,420
చంద్రుగొండ...23,893
చర్ల... 32,744
చుంచుపల్లి...39,758
దమ్మపేట...44,687
దుమ్ముగూడెం...36,772
గుండాల...13,287
జూలూరుపాడు...28,070
కరకగూడెం.... 12,879
లక్ష్మిదేవిపల్లి...32,854
మణుగూరు...37,229
ములకలపల్లి....28,236
పాల్వంచ....29,107
పినపాక...27,324
సుజాతానగర్...23,438
టేకులపల్లి...42,040
ఇల్లేందు....46,812

## లక్ష్య సాధనకు ప్రణాళికలు అవసరం

**ఖమ్మం - మహా:** గిరిజన సమాజం అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని, విద్యార్థుల మనసులో చిన్నప్పటి నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడమే భవిష్యత్తులో స్థిరతకు మార్గమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. జీవితం అనే ప్రయాణంలో విద్యార్థులు స్వప్నాలకు ఆకారమిస్తూ, అవగాహనను పెంపొందించుకుని, లక్ష్యాల పట్ల నిబద్ధతతో ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకించి గిరిజన బాలబాలికలు తమ సామర్థ్యాలను సమర్థంగా ఉపయోగించుకొని ఉన్నత స్థానాలలో నిలవాలని ఆకాంక్షిస్తూ, వారికి కెరీర్ మార్గదర్శకాన్ని అందించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టింది. మంగళవారం నాడు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పర్యటించారు. ఖమ్మంలోని ఏహెచ్ఎస్ బాలికలు, మధిరలోని ఎస్టిజీహెచ్ బాలికల పాఠశాల, పీఎంహెచ్ అర్బన్, రూరల్ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలనుకుంటున్నారో తెలుసుకునే ప్రయత్నం చేశారు. వారి అభిరుచులు, ఆశయాలు, ఆసక్తుల ఆధారంగా కెరీర్ గైడెన్స్ కల్పిస్తూ పలు సూచనలు చేశారు.



## జర్నలిస్ట్ ల సంక్షేమం టీడబ్ల్యూజెఎఫ్ లక్ష్యం



**కారేపల్లి, మహా:** జర్నలిస్టుల సంక్షేమం లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ జిల కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కారేపల్లి మండల పరధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మ తల్లి ఫంక్షన్ హాల్ లో జరిగిన టిడబ్ల్యూజెఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ నాయకులు, జర్నలిస్ట్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో జర్నలిస్టుల సమస్యల కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ విజయాలు సాధిస్తున్న సంఘం టీడబ్ల్యూజెఎఫ్ మాత్రమేనని అన్నారు. ఈ సంఘం ద్వారా అనేక విజయాలు సాధించామని గుర్తు చేశారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి, అందులో విజయం సాధించామని తెలియజేశారు. అలాగే ఆర్టీసీ బస్సులో, ఏసీ బస్సులను జర్నలిస్టులకు సౌకర్యం కల్పించింది టీ డబ్ల్యూజెఎఫ్ అని గుర్తు చేశారు. జర్నలిస్టుల హెల్త్ విషయంలో కార్పొరేట్ వైద్యంతో పాటు, ప్రభుత్వ హాస్పిటల్ లో కూడా మెరుగైన వైద్యం చేయించడం కోసం సంఘం పోరాటం చేయడంతో, వారి పోరాట ఫలితంగా ప్రభుత్వం సిఫారసులు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న జర్నలిస్టులందరు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించడం ఖాయమని, జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండాలని, ఒకే గొడుగు కిందకు రావాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, వేగినాటి మాధవ్ రావు, కే. వెంకటేశ్వర్లు, రవికిరణ్, మండల జర్నలిస్ట్ లు రాంకిషోర్, అశోక్, సతీష్, భయ్యా నాగేశ్వరరావు, శంకర్, శ్రీనివాస్, నాగరాజు, రమేష్, చందు, బాగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ శపించాడంటూ కాంగ్రెస్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

**ఖమ్మం - మహా:** బీజేపీ జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న సమయంలో జరిగిన ఒక చిన్న ఘటనను ఆధారంగా చేసుకుని, కాంగ్రెస్ నాయకులు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ నైతికతను గాలికి వదిలిన చర్యగా బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్ ప్రధాన కార్యదర్శులు మాడుగుల చిన్నికృష్ణ , నల్లగట్టు ఉపేందర్ ఘాటుగా స్పందించారు. బీజేపీ నేతలు మీడియాతో మాట్లాడుతూ, “సుధాకర్ రెడ్డి గారు అంబేద్కర్ విగ్రహాన్ని ఆత్మీయతతో శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ కాలుజారి కిందపడ్డారు. దీనిని ఆధారంగా చేసుకుని, ‘అంబేద్కర్ శపించారని’ కాంగ్రెస్ నేతలు చెప్పడం హాస్యాస్పదమే కాకుండా దురుద్దేశంతో కూడిన రాజకీయం” అని తీవ్రంగా విమర్శించారు. అంతేకాకుండా, ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న నాయకులంతా గతంలో మూడు నాలుగు పార్టీల్లో సంచరించిన వారేనని బీజేపీ నేతలు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారంతా పార్టీ మారిన నేతలే. అధికారం కోసమే పార్టీలు మార్చుకుని, ఇప్పుడు కాంగ్రెస్‌లో స్థిరపడ్డారు. రేపు అధికారంలోకి వేరే పార్టీ వచ్చినా, అక్కడికి వెళ్లిపోవడం ఖాయం,” అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు. “పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ఎప్పుడూ కుల, మతాలకు అతీతంగా ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తుంటారు. ఆయన పేదల పట్ల చూపే కరుణ, శ్రమను ఎవరూ కొట్టిపారలేరు. అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిగా శుభ్రం చేయడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. ఆయన ఫోటోలకు పోజులివ్వని, నిజంగా పనిచేసే నాయకుడు. అలాంటి వ్యక్తిపై కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది,” అని వారు తెలిపారు. అంతేకాక, కాంగ్రెస్ పార్టీ గతంలో అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించేందుకు ఒక ఇంటి పనిమనిషిని అభ్యర్థిగా నిలబెట్టిందన్న చారిత్రక సంగతిని బీజేపీ నేతలు గుర్తు చేశారు. “అంబేద్కర్ గారిని గౌరవించింది బీజేపీయే. భారతరత్నగా సత్కరిం చింది బీజేపీ ప్రభుత్వం. పార్లమెంటు భవనంలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించింది కూడా బీజేపీయే. కాంగ్రెస్ చేతుల్లో అంబేద్కర్‌కు గౌరవం లభించదనే తేల్చాలి,” అని విమర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ, ఎస్టీ మోర్చా నేతలు కాంగ్రెస్ నాయకులకు సూచిస్తూ, “రాజకీయ విమర్శలతో పరస్పర దూషణలు చేయడం కన్నా ప్రజాసేవతో పోటీ పడండి. పొంగులేటిలాంటి శ్రమజీవి నాయకుడిపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ దిగజారిన స్థాయిని సూచిసు ్తన్నాయి” అనిజిల్లా ఉపాధ్యక్షులు రీగన్ ప్రతాప్ మరి యు తగరం శ్రీనివాస్ , జిల్లెల్ల నాగరాజు కందుల శ్రీకృష్ణ మరియు తదితర దళిత మోర్చా నాయకులు ధ్వజమెత్తారు.

## కూసుమంచి ప్రెస్ క్లబ్‌లో రిపోర్టర్ జన్మదిన వేడుకలు

**కూసుమంచి, ఏప్రిల్ 15, మహా:** మండల కేంద్రంలోని కూసుమంచి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో దిశ దినపత్రిక విలేఖరి కొలికపొంగు సతీష్ జన్మదిన వేడుకలను తోటి జర్నలిస్ట్ ఘనంగా జరుపుకున్నారు. ఆయన జన్మదినం పురస్కరించుకొని మండల విలేకరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జర్నలిస్టు కే. సతీష్ కు శాలువాతో సన్మానించి స్వీటు తినిపించారు. ఆయురారోగ్యాలు సిద్ధించాలని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మండల విలేకరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య, కోశాధికారి గరిణె. నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు సారబుడ్ల గోవిందరెడ్డి, కార్యదర్శులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు, మేడవరపు రాంబ్రహ్మం, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాసరావు, పోశం నాగార్జున, కమిటీ సభ్యులు మాతంగి భార్గవ్, వేముల జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి వీరభద్రం, ఉమా నాయక్, సతీష్ అభిమానులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం:భీమిరెడ్డి

**కూసుమంచి, ఏప్రిల్ 15, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో మండలంలోని 76 మంది లబ్ధిదారులకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వెళ్ళి వైద్య సేవలు పొందిన అనంతరం ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ గా ప్రభుత్వం చేయూతను అందిస్తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలను ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, కాంగ్రెస్ నాయకులు జూకూరి గోపాల్ రావు, పెండ్ర అంజయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, చాట్ల పరుశు రాం, కొండా శ్రీనివాస్ రావు, కంచర్ల జీవన్ రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు



## ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సలహాదారుగా దమ్మపేట ఐఎఫ్ఎస్ నియామకం

**దమ్మపేట ,ఏప్రియల్ 15మహా :** ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సలహాదారు గా దమ్మపేట పట్టణానికి చెందిన రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి పసుమర్తి మల్లి ఖార్జునరావు ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వాసవీ క్లబ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లిఖార్జున రావు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ ఫారెస్ట్ గా పదవీ బాధ్యత లు కొనసాగించి రిటైర్మెంట్ అయ్యారు. కాగా ఆయన సేవలను గుర్తించిన ఏపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటవీ అభివృద్ధి సలహాదారుగా నియమించుకోవడం చా సంతోషకరమని పట్టణానికి చెందిన ఆర్య వైశ్య సంఘం ,వాసవీ క్లబ్ సబ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు.



## ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

**నేలకొండపల్లి, ఏప్రిల్ 15 మహా:** తల్లిదండ్రులు మందలించారని... చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ యశ్వంత్ (18) అనే ఇంటర్ సెకండ్ హియర్ చదువు పూర్తి చేసిన విద్యార్థి ఇటీవల జరిగిన ఇంటర్ మీడియట్ పరీక్షలు వ్రాశాడు. పరీక్షలు అయినప్పటీ నుంచి తల్లిదండ్రుల మాట వినకుండా ఇష్టం వచ్చినట్లుగా తిరుగుతూ...తల్లిదండ్రలను దిక్కిరిస్తున్నాడు... ఈ నేపథ్యంలో మంచి మార్గంలో పయనించాలని వారు మందలించటంతో మంగళవారం నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రం సమీపంలో ఓ వెంచర్ లో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి సమాచారం ?? ఇవ్వటంతో పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని పంచనామా నిర్వహించారు. తండ్రి రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో పోస్టుమార్టమ్ నిర్వహించారు. మృతదేహం పై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పడి రోధిస్తున్న తీరు అందరిని కంట తడిపెట్టించింది.



## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన సండ్ర...

**తల్లాడ ఏప్రిల్ 15,( మహా):** తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పర్యటించారు ఇటీవల అకాలంగా సంభవించిన గాలి దుమ్ములు మరియు అకాల వర్షం కారణంగా రైతు ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం తడిసి ముద్దయింది.నోటి కాడికి వచ్చిన ధాన్యం ఇలా ఒక్కసారిగా నష్టం వాటిల్లడం చేత రైతులు గగ్గోలు పెడుతిన్నారని ,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,నాయకులు దగ్గిదేవర వెంకట్ లాల్, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,కోడూరీ వీర కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇస్నపల్లి అశోక్, స్థానిక రైతులు పాల్గొన్నారు..



## శ్రమికుల పక్షపాతి ఎర్ర శ్రీకాంత్‌కు ఘన నివాళి

**ఖమ్మం - మహా:** కార్మిక వర్గ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్ర శ్రీకాంత్ జ్ఞాపకార్థంగా మంగళవారం ఖమ్మం కూరగాయల మార్కెట్‌లో నిర్వహించిన సంస్మరణ సభలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు తోట రామారావు మాట్లాడుతూ, “ఎర్ర శ్రీకాంత్ మృతి కార్మిక వర్గానికి తీరని లోటు. శ్రమజీవుల అభ్యున్నతే ఆయన ఆశయం” అని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు, సీపీఎం జిల్లా నేత వై.విక్రమ్ మాట్లాడుతూ, “శ్రీకాంత్ సొంత జీవితాన్ని త్యాగం చేసి, శ్రమికుల సాధికారత కోసం ఉద్యమించిన గొప్ప నాయకుడు” అని కొనియాడారు.



## భూ నిర్వాసితులతో అధికారుల గ్రామసభ

**కారేపల్లి, మహా:** డోర్నకల్ – భద్రాచలం రోడ్ రైల్వే రెండో లైన్ నిర్వాసితులతో అధికారులు మంగళవారం కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు భూములు ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పరిహారం వివరాలను గ్రామసభలో అధికారులు వివరించారు. రైల్వే లైన్ కోసం విలువైన భూములు ఇండ్లు కోల్పోతున్నామని తమకు బహిరంగ మార్కెట్ అనుగుణంగా పరిహారం పెంచాలని నిర్వాసితులు అధికారులు కోరారు దీంతో అధికారులు రైల్వే క్యాబిన్ బజార్లోని రైల్వే లైన్ కింద పోతున్న ఇళ్లను పరిశీలించారు. ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితుల కు తగు న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, తహసీల్దార్ సంపత్ కుమార్, ఆర్ఐ సామినేని నరసింహారావు, రైల్వే ఏఈ శ్రీకాంత్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు తురక నారాయణ తదితరులు పాల్గొన్నారు.



09
Follow: @ANNTELUGU
16-04-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# సిరులు పండించే కొర్రమీను

## చేపల పెంపకంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

- కొర్రమీను చేపల పెంపకంతో లక్షల్లో లాభాలు
- కొర్రమీను చేపల పెంపకానికి మహిళలు ముందుకు రావాలి
- ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం
- కొర్రమీను పెంపకంలో రాష్ట్రానికి జిల్లా ఆదర్శం కావాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 15 (మహా):** సిరులు పండించే కొర్రమీను చేపల పెంపకం ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్లో జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు, వ్యవసాయ శాఖ ఏపీఎంలకు కొర్రమీను చేపల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ వ్యవసాయం అన్ని సమయాల్లో కలిసి వస్తుందని గ్యారంటీ లేదు.. ఎందుకంటే వర్షాలు ఎక్కువ పడిన ఇబ్బందే .. తక్కువ పడినా కూడా ఇబ్బందే.. ప్రకృతి సహకరిస్తేనే అధిక దిగుబడిని పొందగలరు. కానీ, అకాల వర్షాల కారణంగా పంట చేతికి అందకుండా పోతుంది. దీంతోపాటు ఇంట్లో ఉన్న మహిళలు మగవాళ్ళు అందరూ మరియు వ్యవసాయ కూలీలు నిరంతరం కష్టపడాల్సి వస్తుంది. కాబట్టి ఒక్కసారి పెట్టుబడితో నిరంతరం ఆదాయం వచ్చే చేపల పెంపకం పైన రైతులు దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఈ చేపల పెంపకంలో కొర్రమీను మాత్రమే ఎందుకు చెప్తున్నామంటే అది ఎటువంటి వాతావరణం అయినా తట్టుకుని బురదలో అయినా బతికే చేప కాబట్టి అని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం కొరకు ఎక్కువ ప్రదేశం కూడా అవసరం లేదని ఒక పావుగుంట ప్రదేశంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇంకో పావు కుంట ప్రదేశంలో ఫామ్ పాండ్ నిర్మాణం, సుమారు మూడు లక్షల యాభై వేల రూపాయలతో చేపల పెంపకానికి అవసరమైన అన్ని వాటర్ ట్యాంక్,దానా వంటివి తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో చేప పిల్ల ఖరీదు 15 రూపాయలు కాగా 1000 చేపల పిల్లల పెంపకం చేపట్టి అందులో 100 చేప పిల్లలు చనిపోయిన 900 చేప పిల్లలు మీ చేతికి వస్తే కిలో సుమారు 300 రూపాయలకు అమ్మిన 2,70,000 రూపాయలు కేవలం 7 నెలల్లో చేతికి వస్తుందని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం యూనిట్ స్థాపన కొరకు బ్యాంకుల ద్వారా పీఎం ఈ జీపి పథకం ద్వారా 35 శాతం సబ్సిడీ వస్తుందని, చేపల పెంపకానికి కావలసిన ఫామ్ పాండ్ నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కొర్రమీను చేపల పెంపకం ద్వారా కేవలం రెండు సంవత్సరాల లోనే పెట్టుబడి వాపసు వస్తుందని లక్షల్లో ఆదాయం చేకూరుతుందని మరి ఇతర పంటల్లోనూ ఇంత ఆదాయం రాదని అందువలన జిల్లాలోని రైతులు మహిళా సమాఖ్య సభ్యులు అధిక సంఖ్యలో కొర్రమీను చేపల పెంపకం చేపట్టాలని సూచించారు. కొర్రమీను చేపల పెంపకంలో నాణ్యమైన దానా వాడాలని, రోజుకు ఐదుసార్లు చేపలకి దాన వేయాలని ఆయన సూచించారు. ఈ దాన అనేది ఆటోమేటిక్ గా సరఫరా అయ్యే విధంగా ప్రయోగాలను శాస్త్రవేత్తలతో కలిసి నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల్ని వాటర్ ట్యాంకర్ లో నాలుగు నెలలు పెంచిన తర్వాత వాటిని నీటి కుంటలో మట్టి మరియు విశాలమైన ప్రదేశంలో పెంచడం ద్వారా పెద్ద పరిమాణంలో తయారవుతాయని తెలిపారు. వాటర్ ట్యాంక్ ఇళ్లలో నీటిని కూరగాయల సాగుచేయవచ్చని తెలిపారు. ఈ విధంగా రైతులు సాగు చేస్తే ప్రపంచం లో అతి పెద్ద మహమ్మారి వచ్చిన కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది పడరు. సాఫ్ట్ వేర్ ఉద్యోగస్తులకు దీటుగా వ్యవసాయం లో లాభాలను పొందవచ్చన్నారు. జిల్లాలోని రైతులు మహిళా సమైక్య సభ్యులు ముందడుగు వేసి కొర్రమీను చేపల పెంపకం చేపట్టి రాష్ట్రానికి చేపల పెంపకంలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు.




### అవగాహన మరియు సందేహాల నివృత్తి

ఆక్వా కనెక్ట్స్ సమస్త వారు కొర్రమీను చేపల పెంపకం, మార్కెటింగ్, చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు మరియు మహిళలకు పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన మరియు సందేహాల నివృత్తి చేపట్టారు. అనంతరం జిల్లాలో ప్రయోగాత్మకంగా అశ్వాపురం మరియు సుజాతనగర్ లో స్థాపించి కొర్రమీను చేపల పెంపకం లో విజయం సాధించిన రైతులు దుర్గాప్రసాద్ మరియు జంపన్న వారు చేపడుతున్న చేపల పెంపకం లో వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ ఖాన్ మరియు ఆక్వా కనెక్ట్స్ సంస్థ ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు మరియు ఏపిఎంలు సుమారు 400 మంది పాల్గొన్నారు.

## సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 15 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో త్రాగు నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల చేశారు . రానున్న వేసవి రోజుల్లో జిల్లా వాసులకు త్రాగు నీటికి ఇబ్బంది రాకుండా ఉండేందుకు నిరంతర పర్యవేక్షణతో మిషన్ భగీరథ మరియు ఇరిగేషన్ అధికారుల సమన్వయంతో మంగళవారం తుపాకుల గూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి అధికారులు 300 క్యూసెక్కుల నీటి ని దిగువకు విడుదల చేయడం జరిగిందని, ఏప్రిల్, మే నెలలో త్రాగు నీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా నీటిని విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## న్యాయవాదుల చట్టం సవరణకు వ్యతిరేకంగా
## ఏ.ఐ.ఎల్.యు. విస్తృత ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 15 (మహా):** అడ్వకేట్స్ యాక్ట్ కు సవరణ చేయటం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకు రానున్న ప్రతిపాదిత బిల్లును వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ న్యాయవదుల్లో విస్తృత ప్రచారం చేపట్టింది. ప్రతిపాదిత సవరణలతో బార్ కౌన్సిల్ స్వతంత్ర ప్రతిపత్తి ప్రశ్నార్థకం అవుతుందని, న్యాయవాద వృత్తి మనుగడకు ప్రమాదకరంగా పరిణమిస్తుందని, ప్రస్తుత చట్టాన్నే కొనసాగించాలని, విదేశీ లాయర్లను అనుమతించొద్దని ఏ.ఐ.ఎల్.యు. నాయకులు డిమాండ్ చేశారు. ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ముసాయిదా బిల్లు ప్రతిపాదనలపై అభ్యంతరాలు, సలహాలు, సూచనలతో కూడిన ఎనిమిది పేజీల వివరణాత్మక కరపత్రాన్ని ఏ.ఐ.ఎల్.యు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి విడుదల చేసారు. జిల్లా వ్యాపితంగా న్యాయవాదులకు మంగళవారం నాడు కరపత్రాన్ని పంపిణీ చేశారు. కరపత్రంలో కొత్త ముసాయిదా బిల్లులోని లోపాలు, కేంద్ర ప్రభుత్వ ఏకపక్షవైఖరిని వివరించారు. ముసాయిదా బిల్లులో న్యాయవాదుల రక్షణ, సంక్షేమ చర్యలపై ఏమీ లేకపోగా, వృత్తిని ప్రమాదంలో పడేసే ప్రతిపాదనలు ఉన్నాయని తప్పుబట్టారు.

## పొంగులేటి సుధాకర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు



**సత్తుపల్లి- మహా:** ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు మూడు నాలుగు పార్టీలు మారారని వీరు బిజెపి జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డిని అంబేద్కర్ శపించాడంటూ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిజెపి ఎస్సీ ఎస్టీ మోర్చా నాయకులు జొన్నలగడ్డ నరేష్, బానోత్ విజయ్ లు మంగళవారం మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసే క్రమంలో సుధాకర్ రెడ్డి కాలుజారి కింద పడ్డాడు అన్నారు. దీనిని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు అంబేద్కర్ శపించాడంటూ విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో బట్టి విక్రమార్క, మినహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరూ మూడు నాలుగు పార్టీలు మారిన వారేనన్నారు. అధికారమే పరమావధిగా, ఆర్థిక స్వప్రయోజనాల కోసమే కాంగ్రెస్లో చేరారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోతే మళ్ళీ వీరంతా తిరిగి అధికారంలోకి వచ్చే పార్టీలో చేరతారన్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోతే కాంగ్రెస్ ఖాళీ అవుతుందన్నారు. తిరిగి పాత నాయకులే ఆ పార్టీకి దిక్కవుతారన్నారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎప్పుడు కులం మతాలు చూడలేదన్నారు. ప్రతి కులంలో ఉన్న వ్యక్తి రాజకీయంగా ఎదగాలని కోరుకున్నా రన్నారు.

## నర్సింగ్ వృత్తి బాధ్యతతో నిర్వహించాలి



**మహా భద్రాచలం:** భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో జరిగిన 'థ్యాంక్స్ గివింగ్ అండ్ ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ,నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావం, బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని అన్నారు. క్యాంపస్ సెలక్షన్స్లు, ఎంపికైన 45 మంది విద్యార్థులను ఆయన అభినందించారు.

# కిష్టారం బంకర్ సమస్యపై సీఎం దృష్టి

**సత్తుపల్లి - మహా:** రైతుల జీవితాల్లో కీలకంగా మారిన సైలో బంకర్ సమస్యపై, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ నిఖార్సైన వినతి, ప్రభుత్వాన్ని కదిలించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే దంపతులు, కిష్టారం గ్రామంలో నిర్మించిన బంకర్ పూర్తి స్థాయిలో ఉపయోగంలో లేక రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ, ''సత్వరమే సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటాం,'' అని హామీ ఇచ్చారు. రైతుల ఆశలు పుట్టించిన ఈ భేటీ, స్థానిక అభివృద్ధికి కొత్త దిక్సూచి కావొచ్చన్న విశ్వాసం కలిగిస్తోంది.



### రైతుల గుండెచప్పుడు సీఎం చెవిలోకి...

కిష్టారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ధాన్య నిల్వ బంకర్ వాడకంలో లోపాల కారణంగా, రైతులు తమ పంటను నిల్వ పెట్టలేక వాణిజ్య కంపెనీల దయాధీనంగా మారారు. ఈ సమస్యను సీఎం చెవిలో వేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డా. రాగమయి , ప్రతి రైతు గుండెచప్పుడు వినిపించే ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటామని పేర్కొనడమే కాక, ''ప్రజలకు ఉపయోగపడేలా తక్షణమే సమీక్షించాలనే ఆదేశిస్తాను,'' అని చెప్పారు. ఈ ప్రకటనతో రైతుల్లో ఊరట నెలకొంది.

### డిఎంఎఫ్‌టి నిధులపై దృష్టిసారించిన సత్తుపల్లి నేతలు

ఖనిజాల అభివృద్ధి నిధులు వివిధ మండలాలకు కేటాయించబడుతున్నా, వాటి వినియోగంలో పారదర్శకత లేదు. పలు ప్రాజెక్టులు శాస్వతంగా నిలిచిపోయాయి. ఈ పరిణామంపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్యమంత్రిని కలవగా, ఆయన స్పందిస్తూ ''నిధుల వినియోగంలో సమగ్ర స్థాయి లో విచారణ చేపడతాం. ప్రతి రూపాయికి లెక్క ఉండేలా చర్యలు తీసుకుంటాం'' అని హామీ ఇచ్చారు. ఈ ప్రకటన స్థానిక అభివృద్ధికి స్పూర్తిదాయకం.



### సత్తుపల్లి సంక్షేమానికి సీఎం హామీ

ప్రజాప్రతినిధుల వినతి, ప్రభుత్వ స్పందన రెండూ ఒకే దిశగా నడిచినప్పుడు సంక్షేమ ఫలితాలు త్వరగా అమలవుతాయి. సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి ముందు ఉంచిన ఎమ్మెల్యే దంపతులు, వాటిపై వస్తున్న స్పందన పట్ల సంతృప్తిగా ఉన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “సత్తుపల్లి ప్రజల బాగు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. సమన్వయంతో సమస్యలు పరిష్కరించగలం,” అని పేర్కొనడం గమనార్హం.

### ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి

రైతులు, ఖనిజ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇప్పుడు రాష్ట్ర హద్దులను దాటి రాజకీయ చర్చల్లోకి వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ , సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై స్పందించేలా చేయడం ప్రశంసనీయం. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాలకు కూడా దారితీయదగిన రీతిలో, ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుత నాయకత్వం ఎలా ఉండాలో చూపించారు.

## రైతు సమస్యలపై పాదయాత్ర



**ఎర్రుపాలెం - మహా:** ఎర్రుపాలెం మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో బీజేపీ గావ్ చలో-బస్తీ చలో కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు నూతక్కి నరసింహారావు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రజల్లో చైతన్యం కలిగించడానికి దోహదపడింది. ఇదే సందర్భంగా ఇటీవలి అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన పంట పొలాలను బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ కుమార్ నాయకత్వంలో బృందం పరిశీలించింది. రైతులను పరామర్శించి పంట నష్టంపై వారి మాటలు విన్నారు. అవసరమైన నష్టపరిహారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తండ్రా వినోద్ రావు, జిల్లా మాజీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఎలూరి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మందా సరస్వతి, చిలువేరు సాంబశివరావు, ముదిగొండ మండల అధ్యక్షుడు అల్లిక శ్రీకాంత్, చింతకాని మండల అధ్యక్షుడు కొండా గోపి, బోనకల్ మండల నాయకుడు తాళ్లూరు సురేష్, మధిర టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్, మధిర రూరల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డుకు సన్మానం



**ఖమ్మం క్రైమ్ - మహా:** ఉద్యోగ విరమణ పొందిన సత్తుపల్లి యూనిట్ హోంగార్డు ఆఫీసర్ మిట్టపల్లి వాణి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా హోంగార్డ్స్ యూనిట్ ఆఫీసర్ ఆర్ ఐ శ్రీ ఎం సురేష్, హెడ్ కానిస్టేబుల్ నవీన్ కుమార్, ఖమ్మం జిల్లా హోం గార్డ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, జాతీయ ఉపాధ్యక్షులు వేంకటేశ్వర్లు, నీరజ, డి .రమేష్ డి.రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యంతో బాధపడే పిల్లలకు భవిత కేంద్రాలు

**ఖమ్మం - మహా:** మానసిక, శారీరక వైకల్యంతో బాధపడే బాలలకు భవిత కేంద్రాలు బాసటగా నిలవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల ఆధునికీకరణ పై ఇంచార్జ్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు ఉన్నట్లు, ఇందులో ప్రత్యేక అవసరాల పిల్లలు విద్యతో పాటు, వారిని సాధారణ పిల్లలుగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని భవిత కేంద్రాలను, మోడల్ అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దినట్లుగా, మోడల్ భవిత కేంద్రాలుగా చేయాలన్నారు. మోడల్ భవిత కేంద్రాల్లో ఏమేం అవసరాలు ఉన్నాయో, నిష్ణాతులైన బృందం, కాంపౌండ్ వాల్, టాయిలెట్లు, బెంచీలు, ఉపకరణాలు, వీల్ చైర్ లు తదితర అన్ని రకాలుగా సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. భవిత కేంద్రాల్లో పిల్లలు ఎక్కువగా నమోదై, అవసరాలు ఉన్న దానిని పూర్తిస్థాయిలో ఆధునికీకరణ కు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఒకవేళ భవనం శిథిలావస్థలో ఉంటే, క్రొత్త భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకుగాను ప్రతిపాదనలు సిద్ధం చేసి శనివారం లోగా సమర్పించాలన్నారు. అవసరమున్న చోట రవాణాకు బస్ సౌకర్యం గురించి ప్రణాళిక చేయాలన్నారు.

